క్లుప్తంగా

ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీవో



పాఠశాలలో స్టాళ్ల ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న ఐటీడీఏ పీవో విష్ణుచరణ్

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల(బాలబాలికలు)ను పార్వతీపురం ఐటీడీఏ పీవో విష్ణుచరణ్ మంగళవారం సందర్శించారు. ఈ నెల 21వ తేదీన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంత నాయక్ పార్వతీపురం మన్యం జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఆయన సందర్శనకు స్థానిక ఏకలవ్య పాఠశాలను సిద్ధం చేస్తున్నట్టు పీవో తెలిపారు. జీసీసీలకు సంబంధించిన, స్టాళ్ల ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశామన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. కార్యకరమంలో ప్రిన్సిపాల్ పెంటన్న, జీసీసీ డీఎం వి.మహేంద్రకుమార్, వైకేపీ ఏపీడీ సత్యంనాయుడు, టీడబ్ల్యూ డీఈఈ సింహాచలం, ఏటీడబ్ల్యూవో సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలకు అధిక ధర చెల్లిస్తాం

• ఏపీసీఎన్‌ఎఫ్ డీపీఎం పి.షణ్ముఖరాజు



ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పిస్తున్న ఏపీసీఎన్‌ఎఫ్ డీపీఎం షణ్ముఖరాజు

గుమ్మలక్ష్మీపురం: ప్రకృతి వ్యవసాయ పంటలను రసాయనిక ఎరువుల ద్వారా పండించిన పంటల కన్నా అధిక ధర చెల్లించి, ఎఫ్‌పీవో(ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ) ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని ఏపీసీఎన్‌ఎఫ్ డీపీఎం పి.షణ్ముఖరాజు తెలిపారు. మండలంలోని పి.ఆమిటి పంచాయతీలోని గిరిజన గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి సీహెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి, గుడ్ అగ్రికల్చర్ పర్చేసెస్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన రైతులతో మాట్లాడి, సేంద్రియ ఎరువులు వాడి పంటలు పండించాలన్నారు. అనంతరం సేంద్రియ ఎరువుల తయారీ, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడంగి దమయంతి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నిమ్మల పావని, ఎస్‌ఎఫ్ఏ జి.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు

కురుపాం: బాపట్ల నగరంలో ఈ నెల 25, 26, 27వ తేదీల్లో చేపట్టబోయే ఏపీ(ఆంధ్రప్రదేశ్) వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి అని ఆ సంఘ నాయకులు కూరంగి మన్మథరావు, గురుగుబిల్లి సూరయ్య కోరారు. ఇదే విషయమై వారు రూపొందించిన వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాగుభూములు, ఇళ్లస్థలాల పంపిణీ, సామాజిక, సాంఘిక న్యాయం, ఉపాధి సాధన, భూస్వామ్య పెత్తందారి దోపిడీ నుంచి విముక్తికి వ్యవసాయ కార్మిక సంఘం కృషి చేస్తోందన్నారు. బాపట్లలో జరగనున్న మహాసభల్లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 25వ తేదీన జరిగే కూలిదండు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తోట జీవన్, పువ్వల ప్రసాద్, కూరంగి గోపి, ఎస్.దుర్గారావు పాల్గొన్నారు.


ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

• మున్సిపల్ వైస్‌చైర్మన్ గున్నేశ్వరరావు


పార్వతీపురం టౌన్: పోటీ పరీక్షల ఉచిత శిక్షణను వినియోగించుకోవాలని ఉషా గున్నేష్ ఫౌండేషన్ ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐ.గున్నేశ్వరరావు అన్నారు. వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉచిత శిక్షణపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో మొదటిసారిగా పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నారన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్, ఆర్‌ఆర్‌బీ, గ్రూప్-1, 2 పోటీ పరీక్షలకు బుధవారం నుంచి కోచింగ్‌ను వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జామి నారాయణస్వామి నోబుల్ వాకర్ సభ్యులు ఐ.వెంకటేష్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.



వీరఘట్టం: పూజలందుకుంటున్న గణనాథుడు



వీరఘట్టం: సెగిడివీధిలో ఏర్పాటు చేసిన మట్టిగణపతి



వీరఘట్టం వడ్డివీధిలో ఏర్పాటు చేసిన గణపతి



వీరఘట్టం కాలేజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణపతి



వీరఘట్టం: కొండవీధిలో మత్స్యవతారంలో గణపయ్య

జై బోలో గణేశ్ మహరాజ్‌కీ..

వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏ వీధిలో చూసినా ధగధగలాడే విద్యుత్‌కాంతుల నడుమ గణనాథుని మండపాలు మెరిసిపోతున్నాయి. ప్రత్యేక ఆకృతులు, అలంకరణలో కొలువైన గణేశుని చూసి, తరించేందుకు భక్తజనం పోటీపడుతున్నారు. విశేషపూజలు చేస్తూ, తమపై కరుణాకటాక్షాలు కుమ్మరించమని వేడుకుంటున్నారు.

–సాక్షి నెట్‌వర్క్.



జియ్యమ్మవలస: వెంకటరాజపురంలో నిమజ్జనానికి తరలిస్తున్న వినాయకుడు




పాలకొండ రూరల్: ఎం.సింగుపురంలో మండపం వద్దకు గణపతి విగ్రహాన్ని తీసుకువెళ్తున్న గ్రామస్తులు



కొమరాడ: రాజ్యలక్ష్మీపురంలో వినాయకునికి పూజలు చేస్తున్న ఎంపీపీ శరత్‌బాబు



వీరఘట్టం సొండివీధిలో ఏర్పాటు చేసిన గణనాథుడు



వీరఘట్టం: తెలగవీధిలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం



పాలకొండ: ఏలాం సెంటర్‌లో కొలువైన 12 అడుగుల గణేశుని విగ్రహం



వీరఘట్టం: కూరాకుల వీధిలో విద్యుద్దీపాలంకరణలో గణనాథుడు



గుమ్మలక్ష్మీపురం: ఎల్విన్‌పేట రామాలయంలో వినాయకునికి పూజలు చేస్తున్న మహిళలు



భామిని: ఒడిశా ప్రాంతానికి తరలిస్తున్న వినాయకుడు



సీతంపేట: ఎస్టీ కాలనీలో గణేశుని ఉత్సవాల నిర్వహణపై సూచనలిస్తున్న ఎస్ఐ నీలకంఠరావు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



అడారు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం: రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అడారు, వండవ, పాపంపేట, శృంగరాయపురం గ్రామాల్లో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని, కరెంట్ లైన్లు బాగు చేయాలని విజ్ఞప్తి చేయగా, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆదేశించారు. అందరూ బాగుండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని, అందుకే ఆయన ఓ వైపు అభివృద్ధి పనులు చేపడుతూనే మరోవైపు సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీలు సూచించిన వారికే పథకాలు దక్కేవన్నారు. ఇప్పుడు అలా కాదన్నారు. అర్హులైన వారందరికీ ఇంటికి వెళ్లి, మరీ పథకాలు అందివ్వడం జరుగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు తెచ్చిన గొప్పతనం సీఎం జగనన్నదేనన్నారు. ఇదిలా ఉండగా, ప్రతీ గ్రామ సచివాలయంలో పరిధిలో ప్రతీ గ్రామం అభివృద్ధికి రూ.20 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబు అండ్ కో మరోసారి మాయమాటలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు సిద్ధమయ్యారని, వారి మాటలు నమ్మవద్దన్నారు. మళ్లీ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మరోసారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, సర్పంచ్‌లు మిడితాన కల్యాణి, నీలం సుధారాణి, వైస్ ఎంపీపీ పత్రి విజయకుమారి, పాలకొండ ఏఎంసీ వైస్ చైర్మన్ పాట్నూరు లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ కర్రి గోవిందరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో మరింత గౌరవం పెరిగేలా పాలన

• సీఎం జగన్ పాలనపై మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

పాలకొండ రూరల్: ప్రజల్లో ప్రజాప్రతినిధులకు మరింత గౌరవం పెరిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ప్రశంసించారు. మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ కనపాక సూర్యప్రకాష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని తెలిపారు. అలాగే ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారమయ్యేలా ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న నిర్మాణ సామగ్రి, ఆర్థికసాయం, ఇతరత్రా సదుపాయాలను లబ్ధిదారులకు వివరించి, వారితో నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు. ఇళ్ల స్థలాలు ఉండి, ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారు ఆర్థికసాయం కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ క్రమంలో పలు శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్సీకి వివరించారు. ఇదిలా ఉండగా, వర్షాకాలం నేపథ్యంలో నెలకొంటున్న విద్యుత్ సమస్యలను వాటపాగు, లుంబూరు సర్పంచ్‌లు వి.రాజారావు, టి.ఉపేంద్రకుమార్ ట్రాన్స్‌కో ఏఈ శ్యాంసుందర్ దృష్టికి తీసుకువచ్చారు. మనబడి నాడు-నేడు అభివృద్ధి పనులను ఎంఈవో కె.సోంబాబు సభ్యులకు వివరించారు. ఈ-క్రాప్, ఈకేవైసీ నమోదుకు రైతులు సహకరించేలా చూడాలని ఏవో వై.వాహిని సభ్యులను కోరారు. గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ద్వారా చేపడుతున్న మరిన్ని రక్షిత మంచినీటి పథకాల గురించి, ఏఈ ప్రవల్లిక తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోట అజయ్ కుమార్, తహసీల్దార్ పి.సోమేశ్వరరావు, ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి, ఏవో డొంక త్రినాథులు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు రోడ్డు పనులకు శంకుస్థాపన

పాలకొండ రూరల్: మండలంలోని నవగాం–జంపరకోట రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు వైస్ ఎంపీపీ కనపాక సూర్యప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి, రోడ్డు నిర్మాణం ప్రారంభించనున్న ప్రదేశాన్ని సందర్శించిన ఆయన ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌ల చొరవతో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఉదయం 9 గంటలకు నవగాం కూడలి వద్ద భూమిపూజ చేసి, పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రణస్థలం రాంబాబు, పాట్లి సర్పంచ్ జి.కృష్ణారావు తదితరులు ఉన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

కొమరాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంను బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లికార్జునరావు ఓ ప్రకటనలో మంగళవారం వెల్లడించారు. ఏవైనా సమస్యల పరిష్కారంపై అర్జీలు సమర్పించాల్సిన వారు కార్యక్రమానికి హాజరుకావచ్చని తెలిపారు.

ఘనంగా విశ్వకర్మ జయంత్యుత్సవాలు



పాలకొండ రూరల్: విశ్వకర్మ పూజల్లో పాల్గొన్న భక్తులు

పాలకొండ రూరల్: స్థానిక పట్టణంలోని వడ్డాది వారి వీధిలో విశ్వకర్మ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం మహాముని విశ్వకర్మకు భక్తులు కుంకుమార్చనలు, పుష్పార్చనలు చేశారు. అలాగే విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించడంపై విశ్వకర్మ, స్వర్ణకార సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

భామిని: మండలంలోని బత్తిలి గ్రామంలో విశ్వకర్మ పూజలు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాయంత్రం విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి, నిమజ్జనం చేశారు.

గిరిజన గ్రామాల్లో శాస్త్రవేత్తల పర్యటన



వరి సాగు పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

సీతంపేట: మండలంలోని మల్లి, కుశిమి, పాత్రుని గూడ గిరిజన గ్రామాల్లో సీతంపేట వ్యవసాయ పరిశోధన స్థానానికి చెందిన శాస్త్రవేత్తలు పి.సీతారాం, పి.సౌజన్యలు మంగళవారం పర్యటించారు. అక్కడి రైతులతో మాట్లాడి, వారు అనుసరిస్తు సాగు విధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఆయా గ్రామాల్లోని వరి సాగును పరిశీలించిన వారు అధిక దిగుబడులకు పలు సూచనలు చేశారు. వరికి సోకే ఆకుమడత తెగుళ్ల నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్‌ను లీటరు నీటికి కలిపి లేదా సీమాస్త్రంను పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో గాయత్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల పయనం



రాష్ట్ర స్థాయి పోటీలకు పయనమైన భద్రగిరి గురుకుల పాఠశాల విద్యార్థులు

గుమ్మలక్ష్మీపురం: రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన విద్యార్థులు మంగళవారం పయనమయ్యారు. ఈ నెల 21వ తేదీ నుంచి గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కేంద్రంగా జరిగే రాష్ట్ర స్థాయి సౌత్‌జోన్ గేమ్స్‌లో వారు పాల్గొంటారని తెలిపారు. భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్ గర్ల్స్ స్కూల్ నుంచి ముగ్గురు, ఏపీటీడబ్ల్యూఆర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ నుంచి ఇద్దరు, ఏపీటీడబ్ల్యూఆర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ నుంచి ఒకరు, ఏపీటీడబ్ల్యూఆర్ బాయ్స్ స్కూల్ నుంచి ఒకరు చొప్పున విద్యార్థులు పోటీలకు వెళ్లారని పీడీ లక్ష్మి వెల్లడించారు.

దేవదాయ భూముల పరిశీలన



భూముల పరిశీలనలో అధికారులు

భామిని: మండలంలోని లివిరి గ్రామంలో వెలసిన గోపీకృష్ణ రాధామందిరానికి పర్లాకిమిడి జమిందారులు కేటాయించిన దేవదాయ భూములను తహసీల్దారు నీలాపు అప్పారావు ఆధ్వర్యంలో అధికారుల బృందం మంగళవారం పరిశీలించింది. ఈ భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు భూముల పరిశీలనకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో దుర్గారావు, మండల సర్వేయర్ రాజేశ్వరరావు, డీటీ రమేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు గెల్లంకి రమేష్, కాగితాపల్లి కృష్ణారావు, కైలాష్ గౌడో తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో 'ఫ్యామిలీ డాక్టర్'

పాలకొండ: మండలంలోని కొండాపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో అన్నవరం పీహెచ్‌సీ వైద్యాధికారి కమలనాథ్ రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ దేవి, ఏఎన్ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.